మూసీ ప్రవాహానికి ఆటంకాలు తొలగించిన హైడ్రా

విశ్వంభర, మూసారాంబాగ్ : హిమాయత్‌సాగర్ నుంచి భారీ మొత్తంలో నీటిని కిందకు వదలడంతో మూసీ నదిలో ప్రవాహం పెరిగింది. పై నుంచి వరదతో పాటు వచ్చిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు మూసారాంబాగ్ వంతెన వద్ద అడ్డం పడి నదీ ప్రవాహానికి ఆటంకంగా మారాయి. చాదర్‌ఘాట్, మూసారాంబాగ్‌లోని శంకర్‌నగర్, మూసానగర్, రసూల్‌పుర తదితర బస్తీల్లోకి వరద పోటెత్తింది. హైడ్రా రంగంలోకి దిగి మూసారంబాగ్ వంతెన వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు చేపట్టింది. గుర్రపు డెక్కతో పాటు.. గడ్డి, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించింది. రెండు జేసీబీలతో పాటు టిప్పర్లను అక్కడే ఉంచి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తోంది. దీంతో వరద సాఫీగా ముందుకు సాగుతోంది. హైడ్రా ఎస్ ఎఫ్‌వో శ్రీనివాస్ నేతృత్వంలో డీఆర్ ఎఫ్, మెట్ బృందాలు, జీహెచ్ ఎంసీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యాయి.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి : టీడీపీ నాయకులు

విశ్వంభర, కళ్యాణదుర్గం : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య అట్టహాసంగా మహిళలకు నేటి నుంచి ఉచిత బస్సు ప్రాయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి బస్సులను ప్రారంభించారు. మహిళకు ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని మాట ఇచ్చి నేడు ఆ పథకాన్ని సగౌరవంగా ప్రారంభించి మహిళల పట్ల తనకున్న గౌరవాన్ని వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని టీడీపీ నాయకులు, మహిళా నేతలు ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగులకు ప్రశంస పత్రాలు

విశ్వంభర, త్రిపురారం : స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా నల్గొండ జిల్లాలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో స్వతంత్ర దినోత్సవం సందర్భముగా నల్గొండ శాంతి భద్రతల పరిరక్షణ, నేరము లను నిరోదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిపురారం మండల ఎస్సైగా పనిచేస్తున్న కైగూరి నరేష్‌కు మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది.

వైల్డ్ వోల్ఫ్ కేఫ్‌లోని హుక్కసెంటర్ పై దాడి

విశ్వంభర, ఎల్బీనగర్ : చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాజీ విగ్రహం వద్ద గల వైల్డ్ వోల్ఫ్ కేఫ్ పై దాడి చేసి చట్ట విరుద్ధంగా నడుపుతున్న హుక్కా సెంటర్ నిర్వాహకులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఇన్స్పెక్టర్ సైదులు తెలిపారు. ఏడుగురు పురుషులు, ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.హుక్కా పాట్స్ 13, హుక్కా హెడ్స్ 15, ఫ్లేవర్స్ 7 , హుక్కా పైప్స్ 9, హుక్కా ఫిల్టర్స్ 18, స్టవ్వు 1 వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య పరిశీలించారు.

ప్రశంస పత్రం పొందిన కానిస్టేబుల్

విశ్వంభర, మహేశ్వరం: కందుకూర్ పోలీస్ స్టేషన్ సీఐ సీతారం తెలిపిన ప్రకారం, కందుకూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ జి. పాండు రంగా రెడ్డి (PC3010) నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలులో విశిష్ట ప్రతిభ కనబర్చారు. ఆయన కృషికి గుర్తింపుగా, రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సీఐ సీతారం, కానిస్టేబుల్ జి. పాండు, రంగా రెడ్డిని అభినందించి, విధుల్లో ఇదే విధమైన ప్రతిభ కొనసాగించాలని ఆకాంక్షించారు.

అప్రమత్తతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉంటాం

ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల అడ్డుకట్ట: ఏసిపి కృష్ణయ్య

విశ్వంభర, ఎల్బీనగర్ : అప్రమత్తతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉంటాం అని ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం చైతన్యపురిలోనే శివాజీ విగ్రహం వద్ద సైబర్ నేరాలు, సీసీ కెమెరాలు, మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి కృష్ణయ్య మాట్లాడుతూ కాలనీలలో తప్పనిసరిగా సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని కాలనీ అసోసియేషన్ వాసులకు సూచించారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నవారు సీసీ కెమెరాలు ఏర్పాటుకు తోడ్పాటున అందించాల్సిన అవసరం ఉందన్నారు. నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకులలో ఉండే డబ్బు కూడా సైబర్ నేరాల వల్ల భద్రత లేకుండా పోతుందని అన్నారు. ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల నుండి సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలకు ,తెలియని వారు లింకులు పంపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. అపరిచితుల వ్యక్తుల నుండి ఫోన్ వస్తే వారు అడిగే ఓటీపీలు గాని, బ్యాంకు వివరాలు కానీ చెప్పవద్దని సూచించారు. దాదాపు ఈ 6 నెలల సమయంలో రాచకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల వలలో పడ్డ దాదాపు రూ.15 కోట్ల రూపాయలను రక్షించడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ మహమ్మారి సమాజాన్ని పట్టిపీడిస్తుందని , డ్రగ్స్ తో చాలా ప్రమాదంగా ఉండాలని నివసించే సమీపంలో ఎవరైనా డ్రగ్స్ , గంజాయి గాని తీసుకుంటున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. డయల్ 100 కు కాల్ చేయవచ్చు అని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగినప్పుడు 1930 సమాచారం అందిస్తే సైబర్ నేరాల బారిన పడ్డ డబ్బును , నేరగాళ్లు ఎకౌంట్లో పడకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి ఇన్స్పెక్టర్ సైదులు, ఎస్సైలు వెంకటయ్య, భద్రయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలి

అనిరుధ్ గుప్త

విశ్వంభర, బషీర్ బాగ్ : విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా అన్నారు. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం అగర్వాల్ శిక్షా సమితిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ అగర్వాల్ శిక్షా సమితి 100 ఏళ్లు పూర్తి చేసుకుందని, ఒక బాలికల పాఠశాలతో ప్రారంభమై, ఈనాడు ఒక మహావృక్షంలా ఎదిగిందన్నారు. తాము శిక్షా సమితిలో మార్పులు చేస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత తమ జీవితాన్ని సజావుగా గడిపేందుకు వీలుగా విద్యాసంస్థలలో కొత్త కోర్సులను చేర్చుతున్నట్లు చెప్పారు. విశిష్ట అతిథిగా కేర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రావు, సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ కేడియా, ఛైర్మన్ ట్రస్ట్ బోర్డ్ డా. శ్యామ్ సుందర్, మేనేజింగ్ ట్రస్టీ డా. మోహన్ గుప్తా, సి.ఎ. నవీన్ కుమార్ అగర్వాల్, సంయుక్త మంత్రి రాజేష్ కుమార్ అగర్వాల్, డి.బి. గర్ల్స్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ మనీష్ కుమార్ అగర్వాల్, ఎల్.బి.ఎం.టి. స్కూల్ సమన్వయకర్త ప్రదీప్ కుమార్ అగర్వాల్, కార్యక్రమ నిర్వాహకులు, భగవతీ బాయి మోటసరి స్కూల్ కరస్పాండెంట్ శేష్ కుమార్ గోపా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమితి ఎన్.సి.సి. కేడెట్లు పరేడ్ నిర్వహించి, పాఠశాల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ వందనం సమర్పించారు. సి.ఎ. నవీన్ కుమార్ అగర్వాల్ తన స్వాగతోపన్యాసం చేస్తూ ఈ సంవత్సరం చాలా ప్రత్యేకమైనదని, ఎందుకంటే ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్థాన్‌ను భారత్ ఓడించిందన్నారు.

వంద రోజుల ప్రణాళిక తో ప్రయోజనం శూన్యం

వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, బడంగ్‌పేట్ : కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించినా, ఆ ప్రణాళిక వల్ల ఏమి ప్రయోజనం కలిగిందో అర్థం కావడం లేదు అని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్‌లోని గుర్రంగూడ, శ్రీనివాసపురం , పంచాయతీ రాజ్ నగర్ కాలనీల్లో భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాలను పర్యటించి కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వర్షాలు వస్తాయని ముందే అలర్ట్ ఇచ్చి డ్రైనేజ్ నాలాలను శుభ్రం చేయించేవారు. కానీ ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో ఎవరికి అర్థం కావడం లేదు అన్నారు. ఎస్ ఎన్ డి పి నాల పనులు గతంలో చాలావరకు పూర్తి చేశామని అని అన్నారు . లెనిన్ నగర్ వెళ్లాలంటే భయపడేవారు ఒక ఫ్లోర్ కాకుండా రెండో ఫ్లోర్ వరకు వర్షపు నీరు వెళ్లేది అలాంటి పరిస్థితులు ఇప్పుడు లేకుండా ఎంత పెద్ద వర్షం కురిసిన సాఫీగా నీళ్లు బయటకు వెళ్లిపోయే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ ప్రజలు చాలా సురక్షితంగా ఉన్నారని తెలిపారు . ఎస్ ఎన్ డి పి నాలా పనులు మిథిలా నగర్, సత్య సాయి నగర్ అసంపూర్తిగా ఉన్నాయని వీటి ప్రభావం వల్లే ఈ కాలనీలు రెండు కూడా ముంపుకు గురి అవుతున్నామని ఆమె పేర్కొన్నారు. ఎస్ఎన్‌డీపీ నాలా పనులు తక్షణమే ప్రారంభించి, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలో మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్ర చైల్డ్‌రైట్స్ కమిషన్ టీమ్

విశ్వంభర, జూబ్లీహిల్స్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ బోరబండ పరిధిలోని శంకర్ లాల్ నగర్ నివాసితుడు అమీర్ ఖాన్ కుమారుడు, రిజాజ్ ఖాన్ (వయసు: 6 సంవత్సరాలు), మోడల్ స్కూల్‌లో ప్రథమ తరగతిలో చదువుతున్నారు. ఇటీవల స్కూల్ ఉపాధ్యాయురాలు తబుసం పాఠ్యపుస్తకం తేలేదనే కారణం చేత బాలుడిని శారీరకంగా గాయపర్చిన సంఘటన. ఈ ఘటన సమాచారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ టీమ్ వెంటనే స్పందించి బాలుడి కుటుంబాన్ని పరామర్శించారు. బాలుడిని ఎందుకు కొట్టాల్సి వచ్చింది అనే విషయంపై తల్లిదండ్రులను విచారించి సమాచారం సేకరించారు. ఈ దుర్మార్గమైన చర్యపై స్కూల్ యాజమాన్యం , సంబంధిత ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి , బోరబండ పోలీసులకు ఆదేశాలు జారీచేశారు. బాలుడి కుటుంబానికి మేము పూర్తి మద్దతుగా ఉంటామని, తగిన న్యాయం జరుగేలా చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్ పర్సన్ మరియు సభ్యులు తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్నా చైల్డ్ రైట్స్ కమిషన్ ను సంప్రదించామని కుటుంబ సభ్యులకు తెలపడం జరిగింది ఈ సందర్భంగా బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో: చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి సభ్యులు వందన గౌడ్, వచన కుమార్, ప్రేమలత అగర్వాల్ బోరబండ పోలీస్ అధికారి స్వప్న పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకు స్వాతంత్ర పోరాటం గురించి తెలియజేయాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, మీర్‌పేట్ : భవిష్యత్తు తరాలకు స్వాతంత్ర పోరాటం గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడ మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహేశ్వరం నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , అర్కల భూపాల్ రెడ్డి ,దీప్లాల్ చౌహాన్ , శ్రీను నాయక్ , అనిల్ యాదవ్, లావణ్య బీరప్ప, మేకల రవీందర్ రెడ్డి, బొక్కా రాజేందర్ రెడ్డి, రజాక్, సునీత బాలరాజ్, రామన్, నవీన్, భరత్, దయానంద్, గోపి యాదవ్, భూపేష్ గౌడ్, విజయలక్ష్మి, గీత, వెంకటేష్, గిరి, రాజు, అంజయ్య, మాధవి, అండాలు, స్నేహలత, మాధవి, లతా శేఖర్, స్వప్న, మాదరి రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు మరింత బాధ్యతను పెంచుతాయి

- ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఎంపీఎస్ఓ సంధ్యా రాణి

విశ్వంభర, హైదరాబాద్ : హైదరాబాద్ జిల్లా హిమాయత్ నగర్ మండల ప్లానింగ్ స్టాటస్టికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న సంధ్యారాణి స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఎంతో సంతోషాన్నిచ్చిందని, అదేవిధంగా పనిపట్ల మరింత బాధ్యత పెరిగింది అన్నారు. అవార్డు రావడానికి సహకరించిన హైదరాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డాక్టర్ సురేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ

విశ్వంభర, చిట్యాల : నల్గొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థినులకు మొహమ్మద్ బియ్యమ్మ జ్ఞాపకార్థము ఆమె కుమారుడు మహమ్మద్ జహంగీర్, ఫాతిమా దంపతులు శుక్రవారం ఆ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొని రూ. 20,000 విలువైన బహుమతులను పంపిణీ చేశారు. బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు క్యారం బోర్డులను పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ సైదా నాయక్, పాఠశాల ఇంచార్జ్ గీత, మామిడి రాములు, మామిడి విష్ణు, లోడ్ రామకృష్ణ, లోడ్ యాదయ్య, పాకాల చంద్రయ్య, పొలిమేర దశరథ, మహమ్మద్ షాహిద్, మొహమ్మద్ జాహిద్, మొహమ్మద్ శానవాస్, మొహమ్మద్ అమనుల్లా, మొహమ్మద్ ఇంతియాజ్, మామిడి అశోక్, మామిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

వాసవి అన్నపూర్ణ ఆర్య వైశ్య సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన ఉప్పల

విశ్వంభర, నాగోల్ : నాగోల్ లో వాసవి అన్నపూర్ణ ఆర్య వైశ్య సంఘం నూతన కార్యాలయాన్ని టి పీసీసీ ప్రధాన కార్యదర్శి,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్న నాగోల్ జై వాసవి అన్నపూర్ణ ఆర్య వైశ్య సంఘం కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, ఆర్యవైశ్యుల్లోని పేదల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై వాసవి అన్నపూర్ణ ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు జగిని అశోక్,ప్రధాన కార్యదర్శి అనిల్, కోశాధికారి సాయి రమేష్ , కొంపల్లి శ్రీనివాస్, కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరా టాలెంట్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశ్వంభర, షాబాద్ : షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్షరా టాబ్లెట్ స్కూల్ లో కరస్పాండెంట్ జి. రాజు గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ ఎందరో భారత వీరుల త్యాగఫలం వల్ల మనం ఈరోజు స్వేచ్ఛ వాయువులను ఆస్వాదిస్తున్నామని అని అన్నారు .మన దేశానికి ఉన్నత పౌరులను అందించడమే వారికి ఇచ్చే గొప్ప బహుమతిని అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ ఆర్కేపురం కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనిసెక్స్ సెలూన్ ను మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పటోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శేఖర్, శ్యామ్ గుప్తా, కపిల్ , నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

- విశ్వంభర, ఎల్బీనగర్